
# సొట్టోడి మాట

రచన: శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు



(గతసంచిక తరువాయి)

'సూడు మామా! ఎంత సొమ్ము ఖరుచైనా నీ కాలు నేను బాగుసేయిత్తా కదా,' అమాయకంగా ఆప్యాయత చూపిస్తూ అంది సీతాలు.

'అదెలాగో' అర్థంకానట్టు ముఖంపెట్టి లచ్చయ్య అన్నాడు.

'సూడు కిందటినెల మనవూరి వెంకటిగాడికి అదెప్పుడో కాలు విరిగిందట! ఆపరేసను సేసినారట! ఇప్పుడెంత సక్కగా ఉన్నాడో తెలుసా?' ముచ్చటపడుతూ సీతాలు అంది.

'దానికెంత ఖరచట తెలుసా?' కనుబొమలు ఎగురవేస్తూ లచ్చయ్య అన్నాడు ఆశ్చర్యంగా.

'ఎంత ఖరుచైనా నేనుండాగా!'

'అదెలాగే సీతాలు!'

'అదెలాగో నే సెబుతాగాని పద ఇప్పుడే టౌనుకి పద! డాకటరిగారికి సూపిద్దాం, ఖరుచు ఎంతో తేలుచుకుందాం' అని సీతాలు వత్తిడి చేసింది.

లచ్చయ్య కాదనలేక వెంటనే బయలుదేరాడు. టౌనులో ఆసుపత్రికి చేరారు ఇద్దరూ కలిసి. ఎండ తీవ్రంగా వుంది. ఆసుపత్రి ఎదురుగా వున్న చెట్టుక్రింద కూర్చున్నారు. లచ్చయ్య చటుక్కున లేచాడు.

'ఏం మామా!'

'ఉండే సీతాలు నువ్విక్కడే వుండు.'

'ఏం?'

'చిన్న పనుంది. ఇప్పుడొచ్చేస్తాను.'

'నీ యెంట నేను ఉంటాను మామా!'

'అబ్బ వుండవే!' అంటూ రెండు వేళ్ళు చూపించాడు లచ్చయ్య. 'మరుగుకి ఎల్లొస్తానే ఆగు' అంటూ కదిలాడు. ఎంతసేపటికీ రాకపోవడంతో బిక్కమొగం వేసింది. ఇంతలో కాలీడ్చుకుంటూ వచ్చాడు.

సీతాలు ముఖం పద్మంలా వికసించింది. 'ఇంత లేటైతే యెట్లా మామా?' అంది సీతాలు.

'ఓలే! డాక్టరుగారు ఎన్ని గంటలకు వచ్చేది కనుక్కొచ్చినానే' అన్నాడు లచ్చయ్య.

'ఎన్ని గంటలకేటి?' ఆత్రంగా అడిగింది సీతాలు.

'మరో గంటలో వస్తారట!'

డాక్టరు రావడం జరిగింది. లచ్చయ్యకు కాలు పరీక్ష చేసారు. ఏభై వేలు ఖర్చు అవుతుంది అని చెప్పాడు. లచ్చయ్య, సీతాలు ఇంటికి తిరుగుముఖం పట్టారు. ఇద్దరూ మాటామాటా ఆడుతూ నడుస్తున్నారు. లచ్చయ్య సీతాలు వంక చూసి, 'ఇంత సొమ్ము ఎట్టాగ వత్తాదే' విడ్డూరంగా అడిగాడు.

'అది నేను సూసుకుంటాను కదా!' అంటూ చెవిలో ఏదో చెప్పింది సీతాలు.

రహస్యం విన్న లచ్చయ్య ముఖం యింత అయింది. 'సర్లే ఆగు!' అంటూ లచ్చయ్య ఒంటివేలు చూపించాడు.

సీతాలు నవ్వుతూనే 'సరే వెళ్ళు' అంది.

చెట్టుచాటుకి వెళ్ళాడు లచ్చయ్య. వేలులలో ఏదో తీశాడు. వెంటనే సీతాలు దగ్గరకు వచ్చి, 'ఏటి మామా?

నీలో నువ్వే మాటాడుకుంటున్నావు?' అంది.

'సీతాలు అన్నీ నీకు సిత్రమేనే.' అంటూ కదిలాడు.

చీకటిపడిన తరువాత సీతాలు, లచ్చయ్య ఇల్లు చేరారు. కిరోసిన్‌బుడ్డీ సీతాలు వెలిగించింది. గునపాం లచ్చయ్యకు అందించింది. వంటగదికి తీసుకెళ్ళింది. 'ఆ పొయ్యిని తవ్వు' అంది సీతాలు.

పొయ్యిమీద గునపాంతో ఒక్కవేటు వేసాడు లచ్చయ్య. 'మోలలోతువరకు తవ్వు మావా' అంది సీతాలు.

బలం ఉపయోగించి లచ్చయ్య త్రవ్వసాగాడు. మొల లోతు దాటింది. 'టక్...టక్' అంటూ కొయ్యిపెట్టె శబ్దం అయింది. 'అబ్బ ఈ సొట్టోడిమాట ఇన్నాళ్ళకు...' అబ్బురంగా అన్నాడు లచ్చయ్య.

పెట్టె బయటకు తీశాడు. పెట్టెలో బంగారం, రత్నాలు రాసులు వున్నాయి. సీతాలు 'ఇదే మావా నా కోసం మా అయ్య దాచిపెట్టాడు! దీంతో నాకు పెళ్ళి సేద్దామని' అంది.

లచ్చయ్య ఆశ్చర్యపడుతూ అది ముఖంలో బయటకు ఏమీ తెలియనట్లు నటిస్తూ, 'ఇది ఇక్కడుందని నీ కెలా తెలుసు?' అని అడిగాడు.

'నా చిన్నప్పుడు ఎక్కడినుండో తెచ్చి దాచాడు. ఎవరికి సెప్పినా సంపేత్తాను అని అన్నాడు. నా మనువుకోసం బంగారంలాంటి మొగుడుకోసం దాచాడు. అది నీకు అప్పగిస్తున్నాను మావా,' కళ్లల్లో నీరు నింపుకుని అంది సీతాలు.

ఇంతలో తలుపు తోసుకుంటూ చిట్టియ్య వచ్చాడు. అంతా చూసి నిర్ఘాంతపోయాడు. కొంతసేపటికి తెప్పరిల్లి, 'ఓర్నీ! సొట్టనాయాలా! నా కొంపకే యెసరెడుతావురా!' అంటూ లచ్చయ్య మీదకు లంఘించాడు.

లచ్చయ్య ఒక్క ఎగురు ఎగిరి, చిట్టియ్య గుండెలమీద గుద్దాడు. చిట్టియ్య నేలమీద పడుతూనే ఒడుపుగా లేచాడు. లచ్చయ్య జుట్టు అందుకున్నాడు. లచ్చయ్య ఒక్కసారి చిట్టియ్య కాళ్ళల్లో కాళ్ళుపెట్టి మండివేసాడు. ఇద్దరూ నేలపై పడ్డారు. నేలపై బోర్లపడి హత్తుకుంటూ ఒకరిపై ఒకరు తిరగసాగారు. చిట్టియ్య లేచి గునపాం గునపాం అందుకున్నాడు. లచ్చయ్య గుండెల్లోకి గురిచూసి కొట్టాడు. లచ్చయ్య తప్పించుకొని చిట్టియ్య డొక్కలో తన్నాడు. చిట్టియ్య నేలపై పడి, మెలికలు తిరగసాగాడు.

సీతాలు భయంతో 'అయ్యా!' అంటూ తండ్రిపై పడింది.

లచ్చయ్య నవ్వుతూ, 'నేను డిటెక్టివ్‌ని!' అన్నాడు.

ఇంతలో పోలీసులు చుట్టుముట్టారు. సబిన్‌స్పెక్టరు 'ఆగు చిట్టియ్యా!' అంటూ పిస్తోలు చూపించాడు. పోలీసులు వచ్చి, చిట్టియ్య చేతికి సంకెళ్ళు వేసారు. 'థాంక్స్' మిస్టర్ లక్ష్మణ్‌గారూ! హంతకుణ్ణి గొప్పగా పట్టారు. అన్నాడు ఇన్‌స్పెక్టర్ మోహన్.

చిట్టియ్య విస్మయంగా చూస్తూ, 'నువ్వు సొట్టోడివి కాదా?' అన్నాడు.

'లక్ష్మణ్ గంభీరంగా, 'అవును నేను సొట్టోడ్నికాదు, పదేళ్ళ క్రితం నీవు గ్రామ మున్సబు కలిసి ప్రెసిడెంటు పరంధామయ్యను మట్టుపెట్టారు. అతని దగ్గర బంగారం దొంగిలించారు. పరంధామయ్యనే కాదు, మున్సబును కూడా నీట్లోముంచి అంతా నీవే దోచేసావు. కానీ తగిన సాక్ష్యాలు లేక తప్పించుకున్నావు. ఇప్పుడు నీవు తప్పుకోలేవు' అంటూ సీతాలు వైపు చూసాడు.

సీతాలు కళ్ళ వెంబడి నీళ్ళు కారుస్తూ ముందుకు వచ్చింది. లక్ష్మణ్ సీతాలను చేతులు అందుకుంది.

బపితావారి...
ప్రత్యేక తయారింపులు
• సీఫోర్, • చూన్‌స్ట్రీ
• రావ్‌టూ, • సెలెక్ట్‌ఒన్
• దట్ సెలక్షన్.
ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు – బనియన్లు,
—: తయారించువారు :—
Phone : 22909
BAPITA KNITTERS
Lakshmi Nagar, Tirupur - 638 602